


# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు రాజధాని వార్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 203, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 ఆదివారం, 07-01-2024
9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# జనం చెంతకే సంక్షేమం...

- జనం చెంతకే సంక్షేమం... అర్హతే ప్రామాణికం..అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం.
- ఇలా ప్రతి ఏడూ... ఏటా రెండు పర్యాయాలు..
- జనవరి-జూన్‌లో అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్, జూలైలో..
- జూలై నుంచి డిసెంబరు వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబరు, జనవరిలో అందిస్తూ...

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆగష్టు, 2023 నుంచి డిసెంబరు, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని 68,990 మంది అర్హులకు, రూ.97.76 కోట్లను సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్.

ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్...

**సంతృప్తి నిచ్చే గొప్ప కార్యక్రమమిది.**

ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. నా దగ్గర నుంచి మొదలుపెడితే.. కలెక్టర్లు, అక్కడ నుంచి సచివాలయస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ ఇదొక పెద్ద సంతృప్తినిచ్చే కార్యక్రమం. ఎవరికైనా, ఎప్పుడైనా ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దాన్ని పరిష్కరించడం కోసం వాళ్ల తరపున మంచి సేవకుడిగా ఉందన్న భరోసా కల్పించే కార్యక్రమం ఇది.

ఎవరైనా ఏ కారణంచేతనైనా పొరపాటు ఒక పథకం వాళ్లకు అందకపోతే.. ఆ పథకంలో వాళ్లకు అర్హత ఉండి కూడా అందకపోయిన పరిస్థితులు వచ్చినప్పుడు.. ఆ స్కీం అయిపోయిన నెల రోజులలోపు వారికి టైం ఇచ్చి, మరలా దరఖాస్తు పెట్టించి.. దాన్ని వెరిఫై చేయించి, ఆరునెలల్లోపు ఆ లబ్ధిదారుడికి అందజేసే మంచి కార్యక్రమం జరుగుతుంది.

**ప్రజలకు ప్రభుత్వం తోడుగా నిలబడుతుంది.**

ప్రజలకు ఈ ప్రభుత్వం తోడుగా నిలబడుతుందనే జవాబు చెప్పే సంకేతం ఈ కార్యక్రమం వల్ల జరుగుతుంది. ప్రతి ఆరునెలలకొకసారి క్రమం తప్పకుండా జూన్, జూలైలో ఒకసారి, మరలా డిసెంబరు, జనవరి నెలల్లో మరొక్కసారి ఆ ఆరునెలలకు సంబంధించిన పథకాలకు.. తెలియక దరఖాస్తు చేసుకోకపోయినా, దరఖాస్తు చేసుకోవడంలో ఏదైనా పొరపాట్లు వల్లనో, కావల్సిన పత్రాలు ఇవ్వని పరిస్థితుల్లో కానీ, ఆధార్‌తో మిస్‌మ్యాచ్ వంటి ఇతరత్రా కారణాల వల్ల.. ఆరు నెలల్లో ఆయా పథకాలు రాని పరిస్థితి ఉంటే.. ఏ ఒక్కరూ మిస్ కాకుండా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం.

2021లో మొదలుపెట్టి- ఆరునెలలకోమారు.

2021లో ఈ కార్యక్రమం మొదలుపెట్టి ప్రతి ఆరునెలలకొకమారు చేస్తున్నాం. ఈ ఐదు పర్యాయాలను లెక్కలోకి తీసుకుంటే దాదాపు రూ.1,700 కోట్లు అర్హత ఉండి పొరపాటున మిస్ అయిన లబ్ధిదార్లకు మరలా తోడుగా నిలబడుతూ వారికి అందించాం. ఇందులో భాగంగా వివిధ పథకాలకు సంబంధించి దాదాపుగా 68,990 మందికి లబ్ధి చేకూరుస్తూ సుమారు రూ.98 కోట్ల మొత్తాన్ని వాళ్ల అకౌంట్ల ద్వారా అందిస్తున్నాం.



వివిధ పథకాల్లో మిస్ అయిన వారికి అండగా.. అమ్మఒడి కార్యక్రమాన్ని మనం తీసుకొచ్చినప్పుడు 42.62 లక్షల మంది అర్హత పొందారు. వారందరి ఖాతాల్లోకి డబ్బులు పడ్డాయి. ఈ పథకానికి సంబంధించి వివిధ కారణాల వల్ల మిస్ అయిన మరో 40,616 మంది మరలా దరఖాస్తు చేస్తుకుంటే ఇవాళ నగదు అందిస్తున్నాం.

**అలాగే జగనన్న చేదోడు ద్వారా అప్పట్లో**

3.25లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు వివిధ కారణాల వల్ల అందుకోలేకపోయిన మరో 15వేల మందికి ఇస్తున్నాం. ఈబీసీ నేస్తం కింద అప్పుడు 4.40 లక్షల మందికి మంచి జరగ్గా.. ఇప్పుడు మరో 4,180 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ వాహనమిత్ర ద్వారా అప్పట్లో 2.80లక్షల మందికి మంచి జరగ్గా ఇప్పుడు మరో 3,030 మందికి మంచి చేస్తున్నాం. మత్స్యకారభరోసా ద్వారా అప్పుడు 1.20లక్షల మందికి మంచి జరగ్గా.. ఇవాళ మరో 2వేల మందికి లబ్ధి జరుగుతుంది. కళ్యాణమస్తు%--% షాదీతోఫా ద్వారా అప్పట్లో 29,934 మందికి మేలు జరిగితే.. ఇప్పుడు 1,912 మందికి లబ్ధి జరుగుతుంది. వైఎస్సార్ కాపునేస్తం ద్వారా 3.60 లక్షల మందికి అప్పుడు మేలు జరగ్గా... ఇవాళ మరో 1,884 మందికి మంచి చేస్తున్నాం. నేతన్న నేస్తం ద్వారా అప్పట్లో 80,686 మందికి మంచి జరగ్గా... ఇవాళ మరో 352 మందికి మంచి చేస్తున్నాం.

**1.17 లక్షల కొత్త పెన్షన్లు.**

వీళ్లే కాకుండా.. కొత్తగా మరో 1,17,161 మందికి పెన్షన్లు మంజూరు చేసే కార్యక్రమం. ఆరునెలలకొకమారు మిగిలిపోయిన వారు అర్హులై ఉంటే.. దరఖాస్తు చేసుకుంటే, వెరిఫై చేసి మంజూరు చేసే కార్యక్రమం చేస్తున్నాం. మరో 1,11,321 మందికి కొత్త బియ్యం కార్డులను కూడా ఈ నెల నుంచి అందిస్తున్నాం. మరోవైపు 6,314 మందికి కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు, 34,623 మందికి కొత్తగా ఇళ్లస్థలాలు అందిస్తున్నాం. ఇవన్నీ కూడా పథకమేదైనా.. ఆరునెలలకొకమారు అర్హులెవరూ మిస్ కాకూడదు అని, పేదవారు ఇబ్బందిపడకూడదని, సాచ్యురేషన్ పద్ధతిలో వివక్షకు తావులేకుండా, లంచం అనే పదానికి తావులేకుండా ఈ కార్యక్రమాన్ని జరిపిస్తున్నాం. పథకం అయిన వెంటనే నెల రోజులు గడువు ఇచ్చి వారు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తు.. వారితో దరఖాస్తు పెట్టిస్తున్నాం. దీనికోసం వాలంటీర్ సేవలు అందుబాటులో ఉంచుతున్నాం. సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. లేదంటే జగనన్నకు చెబుదాం 1902కు కాల్ చేసినా అక్కడ నుంచే వాళ్లు ఎలా అప్లై చేసుకోవాలి, ఏ పత్రాలు ఇవ్వాలన్నది గైడెన్స్ ఇస్తారు.

**అర్హులు మిగిలిపోకూడదన్న భావనతో**

ఇవన్నీ కూడా జవాబుదారీతనం, పారదర్శకతతో ఏ ఒక్క అర్హులూ ఉండిపోకూడదు అన్న భావనతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పే సంకేతాలు. వీటిని 6 నెలలకొకమారు చేస్తూ.. ప్రజలకు మంచి చేసేందుకు మన ప్రభుత్వం ఎంత తోడుగా ఉందో చెప్పడానికి ఈ కార్యక్రమం ఒక సందేశంగా పనిచేస్తుంది.

కలెక్టర్లు దగ్గర నుంచి సచివాలయం సిబ్బంది వరకూ ప్రతి ఒక్కరూ ఎంతో ధ్యాసపెట్టి, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా వాళ్లందరికీ తోడుగా నిలబడి, సహాయ సహకారాలు అందిస్తున్నారు. వీళ్లందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేస్తూ... కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నాం అని సీఎం వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు.

rajadhanivartalu.com




# విఐటి-ఏపి లో అడ్వాన్సెస్ ఇన్ డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్మె షిన్ లెర్నింగ్ పై 5వ అంతర్జాతీయ సదస్సు



- **విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో అడ్వాన్సెస్ ఇన్ డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ మరియు మెషిన్ లెర్నింగ్ (×జూణజమీ-24) పై 5వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**

జనవరి 5, 2024 న విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో అడ్వాన్సెస్ ఇన్ డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ మరియు మెషిన్ లెర్నింగ్ పై 5వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమయ్యింది. ఈ సమావేశాన్ని రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో పరిశోధకులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, జ్ఞాన మార్పిడికి వేదికగా ఉపయోగపడుతుంది మరియు డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ మరియు మెషిన్ లెర్నింగ్‌లో అభివృద్ధి పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

ప్రారంభకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుమీత్ వర్మ (ఇంటెల్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరెక్టర్ (స్ట్రాటజీ) హాజరై సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి మరియు సాంకేతిక అంశాలపై తనదైన శైలిలో సూచనలు చేసారు.

ఈ సదస్సుకు ప్రముఖ కన్వీనర్లుగా డా. ఉమాకాంత్ నందా మరియు డా.రవీంద్ర ధూళి వ్యవహరించగా, డా.లఖన్ దేవ్ శర్మ మరియు డా.రోహిత్ లోరెంజో జనరల్ చైర్స్ గా వ్యవహరించారు.

విఐటి-ఏపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డా.ఎస్. వి. కోటా రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం యొక్క అకడమిక్ విజయాలు మరియు మైలురాళ్లను హైలైట్ చేశారు.

ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు మరియు ఇండస్ట్రీలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించారు.

**విదేశాల్లో ఉంటున్న ప్రవాసాంధ్ర ఉద్యోగులు,వలసకార్మికులు, విద్యార్థులకు సదవకాశం**

రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అందిస్తున్న ప్రవాసాంధ్ర భరోసా బీమా ప్రీమియంలో 50% రాయితీ అందిస్తున్న ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో, ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షులు శ్రీ వెంకట్ ఎస్. మేడపాటి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు అనేక సేవలను అందిస్తోంది.ది.

ఈ బీమా వలన ముఖ్య ప్రయోజనాలు

1. బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం
2. ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు రూ. 1లక్ష వరకు చెల్లింపు
3. బీమా తీసుకున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి హాస్పిటల్ ఖర్చులకు రూ. 50 వేల వరకు చెల్లింపు... ఇవే కాకుండా మరెన్నో ప్రయోజనాలు.

ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో దాతలు ముందుకు వచ్చి వలసకార్మికులకు బల్క్ గా (ఎక్కువ సంఖ్యలో) కూడా ఈ బీమాలో నమోదు చేయించవచ్చు. ఏపీఎన్ఆర్టీఎస్ కో ఆర్డినేటర్లు ఆయా దేశాలలో దీని గురించి విస్తృత ప్రచారం చేసి, అవగాహన కల్పించి దాతల ద్వారా ఈ బీమాలో నమోదు చేయించాలని శ్రీ మేడపాటి కోరారు.

ప్రవాసాంధ్ర భరోసా బీమా లో నమోదు చేసుకోవడం వలన అనుకోకుండా జరిగే కొన్ని ప్రమాదాల వలన ఈ బీమా మీ కుటుంబానికి రూ. 10 లక్షల వరకు ఆసరాగా ఉంటుందని సీఈఓ శ్రీమతి హేమలత అన్నారు.

ప్రవాసాంధ్ర భరోసా బీమా నందు నమోదు కొరకు APNRTS 24/7 హెల్ప్‌లైన్ ం91-863-2340678బీ ం91 85000 27678 (వాట్సప్) ను సంప్రదించండి మరియు వెబ్ సైట్-బీమా పేజి https://www.apnrts.ap.gov.in/index.php/home/insurance_new లో లాగిన్ అవ్వండి. లేదా insurance@apnrts.com; helpline@apnrts.com కు ఇమెయిల్ చేయండి.

ఏపీఎన్ఆర్టీఎస్ అందించే వివిధ సేవలు, అప్డేట్స్ కొరకు https://www.apnrts.ap.gov.in ని సందర్శించండి

# విస్తృతస్థాయిలో సాహితీమూర్తులకు పురస్కారాలు



- **అనంతపురంలో ఈ నెల 9న " అనంత తెలుగు బాషా వైభవ సదస్సు "**
- **రాష్ట్రంలో తెలుగు బాషా వికాసం కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..**
- **విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర సాహితీ సదస్సు నిర్వహిస్తున్నాం..**
- **నెల్లూరులో దక్షిణాంధ్ర సాహితీ సదస్సు నిర్వహిస్తున్నాం..**
- **తణుకులో గోదావరి సాహితీ వైభవ సదస్సు నిర్వహిస్తున్నాం..**
- **ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలు, కవిపండితులు, సాహితీమూర్తుల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరుస్తున్నాం..**
- **ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు.**

**రాజధాని వార్తలు, విజయవాడ:** అనంతపురంలో ఈనెల 9న "అనంత తెలుగు బాషా వైభవ సదస్సు " నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన 90 మందిని ఈ సమావేశంలో సత్కరిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు అన్నారు.

విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పి. విజయబాబు మాట్లాడుతూ ' అనంత ' తెలుగు బాషా వైభవ సదస్సు అదేవిధంగా మున్ముందు ఆంధ్ర ప్రదేశ్ అధికార బాషా సంఘం తరపున తెలుగు బాషా గొప్పతనాన్ని నలుదిశలా వ్యాపింప చేసేందుకు నిర్వహించబోవు కార్యక్రమాల వివరాలను పాత్రికేయులకు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలందరూ ఈసదస్సుకు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన విజ్ఞప్తి చేసారు.

పాలనావసరాల కోసం, తెలుగు భాషా సంస్కృతుల పరిపుష్టికి బాషా సంఘం పాటు పడుతున్నదన్నారు. తెలుగు భాష, ప్రపంచీకరణ నేపథ్యంలో రేపటి తరం భవిత కోసం ఆంగ్ల భాష అన్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి భావాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషా వికాసం కోసం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా అయన గుర్తు చేసారు. ఈ క్రమంలో తెలుగు భాషా వికాసం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగు సాహితీమూర్తులను విస్తృతస్థాయిలో పురస్కారాలు అందించి ముఖ్యమంత్రి ఆశయాలకు అభిరుచులకు అనుగుణంగా వారిని సగౌరవంగా సత్కరిస్తున్నామని అయన ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా గిడుగు రామ్మూర్తి వారోత్సవాలు, వేమన శత జయంతి ఉత్సవాలు, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, అల్లూరి శత జయంతి వేడుకలు, గుర్రం జాషువా జయంతి ఉత్సవం, శంకరంబాడి సుందరాచార్య జయంతి, పొట్టి శ్రీరాములు జయంతి మరియు తెలుగు 'గళ' ప్రతిభా పురస్కారాలు వంటి వివిధ కార్యక్రమాలలో లబ్దప్రతిష్టులైన అనేకమంది సాహితీమూర్తులను, అదేవిధంగా టీవీ, రేడియో 'స్వర' మాంత్రికులను ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున పురస్కారాలతో ఘనంగా సత్కరించామని అయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేది అనంతపురం జిల్లాలో 'అనంత' తెలుగు భాషా వైభవ సదస్సు నిర్వహిస్తూ 90 మందిని ఈ సదస్సులో సత్కరిస్తున్నామని. 10 మంది సాహితీస్రష్టలను తెలుగు భాషా సేవ జీవిత సాఫల్య పురస్కారాలతోనూ, 40 మందిని తెలుగు భాషా సేవ ప్రతిభా పురస్కారాలతోనూ, మరో 40 మంది కవులు, కళాకారులను కూడా సత్కరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సాహిత్య వైశిష్ట్యం, జిల్లా భాష, పద్య కవిత్వం, ఆధునిక కవిత్వం, నవల, కథానిక, జానపదం, బళ్ళారి రాఘవ నాటకం, సాహిత్య విమర్శ, సాహిత్యంలో హాస్యం వంటి ప్రత్యేక ప్రసంగాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 'జయహో శ్రీకృష్ణదేవరాయలు' నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగానే పూర్వ జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు కలిపి విశాఖపట్నం కేంద్రంగా 'ఉత్తరాంధ్ర సాహితీ సదస్సు' నిర్వహించనున్నామన్నారు. పూర్వ జిల్లాలైన నెల్లూరు, ప్రకాశం జిల్లాలు కలిపి నెల్లూరులో 'దక్షిణాంధ్ర సాహితీ సదస్సు', తణుకులో 'గోదావరి సాహితీ వైభవ సదస్సు', నిర్వహిస్తున్నామన్నారు. 'ధార్మిక సాహితీ సదస్సు' కూడా నిర్వహించనున్నామని అయన తెలిపారు.

టీవీ యాంకర్లకు తెలుగు 'గళ' ప్రతిభా పురస్కారాలు ఇచ్చిన విధంగానే మీడియా రంగంలో వ్యాస రచయితలకు అంటే తెలుగు భాష మీద మంచి పట్టు ఉన్న 'ఫీచర్ రైటర్లకు' కూడా పురస్కారాలు ఇవ్వనున్నామన్నారు. ఇదే క్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలు, కవి పండితులు, సాహితీమూర్తుల వివరాల జాబితాను సమగ్రంగా నవీకరిస్తున్నామన్నారు. కనుక వారి పేరు, చిరునామా, చరవాణి, మెయిల్ అడ్రస్, రచనలు తదితర పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం అధ్యక్షుల వారి ఆంతరంగిక కార్యదర్శి బిట్టు రమేష్, చరవాణి. 8801811782, అదనపు అనంతరంగిక కార్యదర్శి వి. రఘు కుమార్ చరవాణి. 79894999978 కు వాట్సప్ ద్వారా లేదా ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం మెయిల్ అడ్రస్ olcommissionap@gmail.com కు పంపవలసిందిగా కోరుతున్నామన్నారు.

తెలుగుభాషాభివృద్ధికి బాషా వికాసానికి విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు శ్రీ పి. విజయబాబు అన్నారు. ఈ సమావేశంలో బాషా సంఘం సభ్యులు ఆచార్య రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు...

- **జనవరి 31న పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఎమ్మెల్సీలు సదస్సు**
- **రాష్ట్ర శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు**
- **శాసనమండలిలో ఎమ్మెల్సీలు పాటించవలసిన విధి, విధానాలపై భీమవరంలో ఎమ్మెల్సీల రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తెలిపారు.**





**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా): శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయం నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ లతో కలిసి ఎమ్మెల్సీల సదస్సు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ శాసనమండలి యొక్క విధి, విధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్స్, సభలో సభ్యులు వ్యవహరించవలసిన తీరు, అనుసరించవలసిన నిబంధనలు, సూచనలు, తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మెల్సీలతో సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సు నిర్వహణకు భీమవరం బివి రాజు కాలేజ్ (విష్ణు కాలేజ్) ను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల క్రిందట ఇటువంటి సదస్సును నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించడానికి ఆలోచన చేయడం జరిగిందన్నారు. సదస్సు నిర్వహణ ప్రాంతంలో బందోబస్తు, పట్టణంలో పారిశుధ్యం నిర్వహణ, అతిథులకు ఆహ్వానం, అతిథి మర్యాదలు, స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, దేవాలయంలలో దర్శనం, ఆశీర్వచనం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె రామాచార్యులు, జాయింట్ సెక్రెటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డిఆర్ఓ బి.శివన్నారాయణ, భీమవరం ఆర్డీవో కె .శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్యామల పాల్గొన్నారు.






## కరీముల్లా



## కవిత్వం - నగరం

నగరం
అప్పుడప్పుడూ
పిలుస్తూ వుంటుంది
సాహిత్య సభలనో
సామాజిక సభలనో
కొన్ని అలల్ని, ఆశయాల్ని
బ్యాగు అరల్లో భద్రంగా దాచి
కన్నార్పని కవిత్వ కనురెప్పనై
దిగులు మబ్బు తుంపరలో తడుస్తూ
బస్సులో ఒదిగి కూర్చుంటాను
కొన్ని రోజులే కావచ్చు
కొన్ని గంటలే కావచ్చు
ఊరిని విడిచి వెళ్తుంటే
తల్లి ఒడిని వీడి వెళ్తున్న బాధ
మసీదు వంటి స్కూలు
మమతల జడివానలయ్యే పిల్లలు
సాయం స్నేహ సమయాలు
టీకొట్టు ముచ్చట్లు
కొన్ని పువ్వులు, కొన్ని నవ్వులు
బఠానీల్ని జేబుల్లో నింపుకుని
పరుగులు తీసే పసిపిల్లాడిలా
వడివడిగా ఇంటికొచ్చి
కొండకెదురు కూర్చుని
కుండ బద్దలు కొట్టినట్టు
కవిత్వం రాయడమంటే
నాకెంతో ఇష్టం
నగరంలో ఏముంది కనుక!
పలకరింతలు, పులకరింతలు
పార్కుల్లో ప్లాస్టిక్ పువ్వులే
నగరంలో నడవటమంటే
వినుకొండ కొండ బండలపై చిందేసినంత
సులభం కాదు.
కీచురాళ్ళ ధ్వనుల్లా హారన్ మోతలు
అచ్చోసిన ఆంబోతుల్లా
సిటీ బస్సులు, కార్లు
కొండచిలువల్లాంటి రోడ్లు
నట్టడివిలో నడిరేయి
దారి తప్పినట్టుంటుంది..
యా అల్లాహ్...
వీళ్ళెట్టా బతుకుతున్నారో
ఇంత ఇరుకిరుగ్గా
ఇంత భయం భయంగా
కవిత్వం ఒక ఉద్యమం
కవిత్వం ఒక పోరాటం
కవిత్వం ఒక తపస్సు
గిజిగాడి గూడులా భావం
ఓర్పు చెట్టుకు వేలాడ్తుంది
నేర్పుతో నడుస్తూ వుంటాను
నాగరికత ఆనవాళ్ళను వెతుక్కుంటూ..





2bhk Apartments, attractive price in Mangalagiri area Call 9440662699

# క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి..

- విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి..
- రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న



**రాజధాని వార్తలు,** పెనుగొండ: నేటి యువత విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని క్రీడలు యువజన సర్వీసులు, రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న తెలిపారు. గురువారం మధ్యాహ్నం పెనుగొండలోని పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను తిలకించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడల నిర్వహణ నియమ నిబంధనలు క్రీడాకారులు తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఏ ఏ సచివాలయ తరఫున ఆడుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ క్రీడల్లో యువతీ ,యువకులు ఉత్సాహంగా పాల్గొని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రస్తుత క్రీడాకారులు క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి క్రీడాకారులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందున విభిన్న ప్రతిభా నైపుణ్యాలతో రాష్ట్రానికి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, ఈ క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభ పతవాలను ప్రదర్శించాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టరు ఒక జట్టుగా, మరొక జట్టుగా జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ లు కాసేపు షటిల్ ఆడి క్రీడాకారులను విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఆ తర్వాత పెనుగొండ కొండపై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండపై నిర్మించిన రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి పనులు చాలా బాగున్నాయని, సుమారు రూ. 13 కోట్లతో నిర్మించిన ఆరు కిలోమీటర్ల మేరకు నాణ్యత కలిగిన రోడ్డు నిర్మించినందుకు సంబంధిత శాఖ ఇంజనీర్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న కోనేరును పరిశీలించారు.

అనంతరం పెనుగొండ నుంచి బయలుదేరి పుట్టపర్తి కోడూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణపు పనులను ప్రిన్సిపాల్ సెక్రటరీ పరిశీలించిన అనంతరం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ అండ్ బి సంజీవయ్య, డి నాగరాజు ఏఈ వెంకటేష్, తాసిల్దార్ సురేష్, కమిషనర్ వంశి, తదితరులు పాల్గొన్నారు.

BUY / SELL PLOTS OF RAJADHANI AMARAVATI
9440662699

# వంచనకు ప్రతిరూపం...

- **58 నెలల జగన్ రెడ్డి పాలన.. దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, విధ్వంసం, వంచనకు ప్రతిరూపం**
- జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సాధించిన ఘనతలు.. రైతు ఆత్మహత్యలు, యువత బలవన్మరణాలు, మహిళలపై అఘాయిత్యాలు, బీసీ..ఎస్సీ..ఎస్టీలపై దాడులు, ప్రతిపక్షాలపై తప్పుడుకేసులు.. భారీగా పెరిగిన అప్పులు.. ప్రజల నెత్తిన పన్నులు, ఛార్జీలభారం
- బీసీల రిజర్వేషన్లలో కోత, ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ నిధులు, బీసీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు.
- ఎస్సీఎస్టీలపై అట్రాసిటీ కేసులు, వారిపై హత్యలు, అఘాయిత్యాలు.
- రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఏపీ నంబర్ – 1, మహిళలపై దురాగతాల్లో అగ్రస్థానం.
- జగన్ రెడ్డి పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు. ఆయన్ని నమ్ముకున్న కొద్దిమంది రెడ్లు తప్ప
- తెనాలి శ్రావణ్ కుమార్ (మాజీ శాసనసభ్యులు)

**మంగళగిరి:**దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, వంచనకు మారుపేరైన జగన్ రెడ్డి 58 నెలల పాలనలో ప్రజల్ని నయవంచనకు గురిచేశాడని, అధికారం కోసం ముద్దులు పెట్టిన వ్యక్తి, ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల్ని పిడిగుద్దులు గుద్దుతూ, పన్నులు.. అప్పులు పెంచి, రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి తలపై రూ.8లక్షల భారం మోపాడని, జగన్ రెడ్డి హాయాంలో పేదల పరిస్థితి దిగజారిపోయి, మరింత పేదలుగా తయారయ్యారని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు.

"విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, చెత్తపై పన్ను, ఇతరపన్నులు, నిత్యావసర ధరలు, పెట్రోల్.. డీజిల్ ధరల పెంపు, వాహనాల పన్ను పెంపు వంటివి జగన్ రెడ్డి హాయాంలోనే అధికంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని పన్నులు.. ఛార్జీల భారం ఏపీప్రజలపైనే పడిందంటే దానికి కారణం జగన్ రెడ్డి. మరోవైపు వ్యవసా య దారుల పరిస్థితి ఈ ప్రభుత్వంలో దారుణంగా ఉంది. రైతులు పండించే పంట లకు గిట్టుబాటు ధరలేదు. ప్రకృతివిపత్తులు, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలేక, పెట్టుబడుల పెరిగి నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడానికి ఈ 58 నెలల్లో వైసీపీప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జగన్ రెడ్డి హాయాంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కౌలురైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండోస్థానంలో ఉంటే, రైతు ఆత్మహత్యల్లో మూడోస్థానంలో ఉంది. తన ప్రభుత్వం రైతుప్రభుత్వమని చెప్పుకునే జగన్ రెడ్డి సాధించిన ఘనత ఇదే. అలానే రైతులపైపడిన అప్పులు కూడా మనరాష్ట్రంలోనే ఎక్కువ.

టీడీపీప్రభుత్వం ఉచితంగా అందించిన ఇసుకను జగన్ రెడ్డి దోపిడీ వనరుగా మార్చుకున్నాడు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజలకు ఇచ్చింది రూ.2.50లక్షల కోట్లు.. జగన్ రెడ్డి, వైసీపీనేతలు కాజేసింది రూ.5.50లక్షల కోట్లు

టీడీపీప్రభుత్వం ఉచితంగా అందించిన ఇసుకను జగన్ రెడ్డి తన దోపిడీ వనరుగా మార్చుకున్నాడు. జగన్ దోపిడీతో భవననిర్మాణ రంగం, దాని అనుబంధ రంగాల కార్మికులు పనిలేక.. పూటగడవక అల్లాడిపోతున్నారు. సంక్షేమం ముసుగులో జగన్ రెడ్డి రూ.8లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చాడు. బటన్ నొక్కుడు పేరుతో ప్రజలకు ఇచ్చింది రూ.2.50 లక్షలకోట్లు అయితే, మిగిలిన రూ.5.50లక్షల కోట్లసొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ముఖ్యమంత్రే చెప్పాలి. మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పి, రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారిస్తూ, 30 లక్షల మంది మందుబాబుల్ని ఆసుపత్రుల పాలు చేశాడు. అమ్మఒడి ముసుగులో అరకొర సాయం చేస్తూ నాన్నబుడ్డి ద్వారా జగన్ రెడ్డి ఒక్కో కుటుంబం నుంచి ఏటా రూ.75వేలు రాబడుతున్నాడు. జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు, డ్రైవర్లు, కార్మికులు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా ఎవరూ సంతోషంగా లేరన్నది వాస్తవం. సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని వంచించాడు. ఆఖరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితికి వచ్చాడు. పోలీస్ శాఖకు ఇవ్వా ల్సిన చెల్లింపులు కూడా నిలిపివేశాడు.

బీసీ..ఎస్సీ..ఎస్టీల సంక్షేమానికి గతప్రభుత్వం అమలుచేసిన 120కి పైగా పథకాల్ని జగన్ రెడ్డి రద్దుచేశాడు ఈ ప్రభుత్వంలో సజ్జల, విజయసాయి, వై.వీ.సుబ్బారెడ్డి లాంటి కొద్దిమంది రెడ్లు మాత్రమే లబ్ధిపొందారు..బాగుపడ్డారు

మరోపక్క అధికారమదంతో వైసీపీనేతలు ఏకంగా దళితులు, బీసీలను దారణంగా చంపేస్తున్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు నిత్యం ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ బతికే దుస్థితి కల్పించాడు జగన్ రెడ్డి. చివరికి వారి ఆస్తులు కూడా లాక్కుంటూ వైసీపీనేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారు. ఆఖరికి ఈ ముఖ్యమంత్రి బీసీ.. ఎస్సీ..ఎస్టీలకు చెందిన 120కి పైగా సంక్షేమ పథకాల్ని రద్దుచేశాడు. రాజ్యాంగబద్ధంగా తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చిన 34శాతం రిజర్వేషన్లను 24శాతానికి కోతపెట్టాడు. కులగణన పేరుతో బీసీల్ని వంచిస్తున్నాడు. జగన్ రెడ్డి పాలనలో అధికారం అనుభవిస్తున్నది అతని సామాజికవర్గం అయితే, బీసీ..ఎస్సీ..ఎస్టీలు కేవలం బాధిత వర్గాలుగానే మిగిలి పోయారు. సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి కొద్దిమంది రెడ్లే ఈ ప్రభుత్వంలో లబ్ధి పొందారు ..సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో ఈ రాష్ట్రంలో సంతోషంగా ఉన్న రెడ్లు ఎవరైనా ఉంటే, వారు జగన్ రెడ్డి వ్యాపార భాగస్వాములో, లేక సాక్షిలోపనిచేసిన వారో, లేక జగన్ బంధువులో అయి ఉండాలి. అలాంటి వారిలో కూడా కొందరికి ఏడుపే మిగిలింది. బీసీ..ఎస్టీ..ఎస్సీ మంత్రులు ఈ ప్రభుత్వంలో తమకు జరిగిన అవమానాలు దిగమింగి, సిగ్గులేకుండా సామాజిక సాధికార యాత్ర చేస్తున్నారు.

బీసీ..ఎస్సీ..ఎస్టీలు నిజమైన సంక్షేమం కోరుకుంటున్నారు గానీ, జగన్ రెడ్డి మోసకారీ సంక్షేమాన్ని కాదు రూ.40వేల కోట్ల విలువైన మైనారిటీల ఆస్తుల్ని జగన్ రెడ్డి.. వైసీపీనేతలు స్వాహా చేశారు

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు నిజమైన సంక్షేమం కోరుకుంటున్నారు గానీ, జగన్ రెడ్డి అందించే మోసకారీ సంక్షేమాన్ని కాదు. టీడీపీప్రభుత్వం అమలుచేసిన పెళ్లి కానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, చంద్రన్న బీమా, విదేశీవిద్య లాంటి పథకాలు ఏమయ్యాయో జగన్ రెడ్డి చెప్పాలి. వైసీపీప్రభుత్వంలోనే బీసీలు, ఎస్టీలు, ఎస్సీల భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయి. మైనారిటీలకు చెందిన వక్ఫ్ భూముల్ని వైసీపీనేతలు స్వాహాచేశారు. జగన్ రెడ్డి.. అతని ప్రభుత్వం రూ.40వేలకోట్ల విలువైన మైనారిటీల ఆస్తుల్ని దోచుకుంది. దుల్హన్ పథకాన్ని రద్దుచేయడానికే జగన్ రెడ్డి అర్థం పర్థం లేని నిబంధనలు పెట్టాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్ వంటి పథకాలు రద్దుచేశాడు.

చంద్రబాబు మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేస్తే, జగన్ రెడ్డి వచ్చాక వారిని కేవలం తన సభలకు వినియోగించుకుంటూ వంచించాడు. డ్వాక్రా రుణపరిమితిని రూ.10లక్షలకు పెంచుతానని, వడ్డీలేని రుణం ఇస్తానని మాయ మాటలు చెప్పి డ్వాక్రా మహిళల్ని మోసగించాడు. జగన్ రెడ్డిని నమ్మి మోసపో యామని అంగన్ వాడీలు, సర్వశిక్ష అభియాన్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు రోడ్లెక్కి నిరసనలు చేస్తున్నారు. ఇలాంటి మోసగాడిని, వంచకుడిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించుకోవాలి. ప్రజల్నే కాకుండా తన కటుంబసభ్యుల్ని, సొంతపార్టీ వారిని కూడా జగన్ రెడ్డి అవసరానికి వాడుకొని వదిలేశాడనే నిజాన్ని ప్రజలు గ్రహించాలి." అని శ్రావణ్ కుమార్ సూచించారు.

Post your classfieds on rajadhanivartalu.com/classfieds
9440662699












# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES


- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




# మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్






Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan